మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## కెసిఆర్‌ను కలిసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తన జన్మ దినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి వివేక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట, జూన్ 13,ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామిని మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం భాగ్యనగరంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి జనార్ధన్, బందెల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కూచన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్

## విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

హవేళీఘణపూర్, జూన్ 13, ప్రభాతవార్త: ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్ని సౌకర్యాలతో నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ హవేలీ ఘన్పూర్ మండలం కూచనపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తహసీల్దార్ సింధురేణుకతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాం పంపిణీ, ప్రాథమిక పాఠశాల సౌకర్యాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల నమోదు శాతం పెరగాలని ఈ గ్రామాల్లో ఉన్న పిల్లలకు ఈ పాఠశాలలోనే అడ్మిషన్ పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం నమోదులో తల్లిదండ్రుల సహకారం మరువలేనన్నారు. ఉపాధ్యాయుల బోధన పటిమ విద్యార్థులను ఆకర్షింప చేసే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు చేస్తున్న విద్యాబోధనలో ఉపాధ్యాయులు పట్టు సాధించాలని తెలిపారు. అనంతరం బడిబాట కోసం కృషి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా కలెక్టర్‌గా కె.హైమావతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ కలెక్టర్‌గా పని చేసిన మిక్కిలినేని మనుచౌదరిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.హైమావతిని జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్య బాధ్యతలు స్వీకరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 13, ప్రభాతవార్త : సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి లు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన

### డిఈవో శ్రీనివాస్‌రెడ్డి



విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తున్న డిఈవో తదితరులు

చిన్నకోడూరు, జూన్ 13, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన అందుతుందని..పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లీపూర్ కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పుస్తాకాలను ఎంఈవో యాదవరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జనార్ధన్, ప్రిన్సిపాల్ నీలిమ, వెలుగు సీసీ బాల రాజు, ఉపాధ్యాయులు, మహిళా సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి శక్తి కేంద్రాల ఏర్పాటు

గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాలమేరకు శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ నూతన శక్తి కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రముఖ్‌లను మరియు ప్రభారిలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతోపాటు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న గ్రామాలను కలుపుకొని 44 పోలింగ్ బూత్‌లను ఎనిమిది నూతన శక్తి కేంద్రాలుగా ఏర్పాటుచేసి వాటికి ప్రముఖ్‌లుగా నియామకం చేయడం జరిగిందన్నారు. అందులో పూర నర్సింహ గౌడ్, గొల్లపల్లి కుమార్, మఠం ప్రమంతనాథ్, గొట్టిపాముల అశోక్, మానుక ప్రవీణ్‌గౌడ్, దుద్దెడ గణేష్, నాగులపల్లి పవన్‌కుమార్, కదుల్ల దేవేందర్‌లను నియామకం చేసినట్లు తెలిపారు. 11 సంవత్సరాలు బిజెపి చేసిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ విజయాలపై, రాష్ట్ర శాఖ తీసుకున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ శక్తి కేంద్రం మరియు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం : తహసీల్దార్

సదాశివపేట, జూన్ 13, ప్రభాతవార్త: భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ సరస్వతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏటిగడ్డ సంఘం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో రైతులు అందచేసిన ధరఖాస్తులను తహసీల్దార్ స్వీకరించి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి ఎంపికలు

గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త): 2025-26 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతి ప్రవేశానికి గజ్వేల్ మండల స్థాయి ఎంపికలు ఈనెల 18న నిర్వ హించబడతాయని ఎంఈఓ కృష్ణ పేర్కొన్నారు. ఈ ఎంపికలో పాల్గొనదలచిన విద్యార్థినీ, విద్యార్థులు ముందుగా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫామ్, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, బోనఫైడ్, పాస్‌ఫోటో, ఆధార్ కార్డుతో ఉదయం 9 గంటలకు జెడ్‌పిహెచ్ఎస్ ప్రజ్ఞాపూర్ నందు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9603783280 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

# రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ధ్యేయం

### ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్



మాట్లాడుతున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

జహీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో ఎంపి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఐదాస్ జానయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, బసంత్‌పూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్, కాంగెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండం గారి తిరుపతిరెడ్డి, నాయకులు హర్షద్‌అలీ,సామెల్, రాందాస్, షైకత్ అలీ, మల్లన్న పాటిల్, అశోక్, రాథోడ్ వినోద్‌కుమార్, శుక్లవర్ధన్‌రెడ్డి, శంశీర్, మునీర్‌పటేల్, మర్జల్ మోసిన్, వీరారెడ్డి, దయానంద్ పాటిల్, నరసింహారెడ్డి, రాజ్‌కుమార్, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు

జహీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణానికి మొదటివిడతగా 313 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గానికి 3300 మందికి ఇండ్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఇండ్లు కట్టుకునేందుకు మహిళా సంఘాల గ్రూపుల నుంచి లక్ష రూపాయల రుణాం రూపంలో అందిస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం పూర్తయ్య వరకు దశలవారీగా 5 లక్షలరూపాయలు అందుకుంటారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రతి హామిని అమలు చేస్తూ వస్తున్నామని గుర్తుచేశారు. జహీరాబాద్ పట్టణానికి రౌండ్ ద క్లాక్‌గా మంచి నీరు అందించేందుకు 62 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పనులను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. నీమ్జ్ ప్రాజెక్టు పూర్తయితే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్‌చైర్మన్ మంకాల్ సుభాష్, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, నాయకులు హన్మంతరావు పాటిల్, కండెం నర్సింలు, శుక్లవర్ధన్ రెడ్డి, మక్సుద్, అశోక్ అప్పారావు, నరేష్‌గౌడ్, అరుణ్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి,ఎండి ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.



ఇక్రిశాట్‌ను సందర్శిస్తున్న ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

## ఇక్రాశాట్‌ను సందర్శించిన ఎపి ఉప ముఖ్యమంత్రి

రామచంద్రాపురం, జూన్ 13, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం పట్టణ శివారులోని జాతీయ రహదారి పక్కలోగల ఇక్రిశాట్‌ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేద అధినేత పవన్‌కళ్యాణ్ శుక్రవారం సందర్శించారు. ఇక్రిశాట్‌లోని ఐఎస్‌హెచ్ (ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్)లో పవన్‌కళ్యాణ్ తన కుమారుడు మార్క్ శంకర్‌ను చేర్చేందుకు చేరుకుని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఇటీవల సింగపూర్‌లో అగ్ని ప్రమాదంలో గాయపడిన మార్క్ శంకర్‌ను ఇక్రిశాట్ పాఠశాలలో చేర్పించేందుకు పూనుకున్నట్లు తెలుస్తోంది. సింగపూర్‌లో అగ్ని ప్రమాదానికి మార్క్ శంకర్ గురైనందున భారతదేశంలోనే విద్యను అందించాలని నిర్ణయించుకుని ఇక్రిశాట్ పాఠశాలను ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. ఇక్రిశాట్‌కు పవన్‌కళ్యాణ్ వచ్చినట్లు తెలుసుకున్న ప్రజలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకుని పవన్‌ను చేసేందుకు విఫల యత్నం చేసినా ప్రయోజనం లేకపోవడంతో అదే పనిగా విషయాన్ని చర్చించుకుంటున్నారు.

## నిరుద్యోగ విద్యార్థి మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ

మునిపల్లి, జూన్ 13(ప్రభాతవార్త): ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే నిరుద్యోగ విద్యార్థి మహాగర్జన పోస్టర్‌ను శుక్ర వారం విద్యార్థి నాయకులు రేగోటి శరత్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిం దన్నారు. యూపిఎస్సి తరహాలో జాబ్ కేలండర్ ప్రకటిస్తామని చెప్పి ప్రభుత్వం విస్మరించిం దన్నారు. నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన మహాగర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



రెవెన్యూ సదస్సులో రైతులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ నగేష్

కొల్చారం, జూన్ 13, ప్రభాతవార్త: భూ భారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కుతుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎలగండ్ల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని రైతులు అందచేసిన దరఖాస్తులను స్వీకరించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందిన ధరఖాస్తులను పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసచారి, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, జూనియర్ సహాయకులు సాయిలు, అమరేశ్వరి, ప్రతాప్‌రెడ్డి, రికార్డు అసిస్టెంట్ షేకయ్య,రైతులు పాల్గొన్నారు.

### బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి...

కొల్చారం, జూన్ 13, ప్రభాతవార్త: బడీడు పిల్లలను బడిలో చేరేలా ఎవరికి వారు కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎనగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మరుగుదొడ్లను వినియోగించుకునేలా చూసుకోవాలని బాధ్యులకు అదేశించారు. విద్యాప్రమాణాల మెరుగకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గవ్వలపల్లిలో రేషన్ కోసం సంచులను క్యూ లైన్‌లో పెట్టిన లబ్దిదారులు

## రేషన్ బియ్యం కోసం లబ్దిదారుల తిప్పలు

చిన్నశంకరంపేట, జూన్ 13,ప్రభాతవార్త: సన్న బియ్యం కోసం చౌకధరల దుకాణాల వద్ద లబ్దిదారులు క్యూ కడుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండటంతో రేషన్ బియ్యం తిసుకునేందుకు ఉదయమే రేషన్ దుకాణాల వద్దకు వెళ్తున్నారు. కాని మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారి ఇవ్వాల్సి రావడంతో లబ్దిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల పరిధి గవ్వలపల్లిలో శుక్రవారం రేషన్ దుకాణం తెరవకముందు లబ్దిదారులు వేకువజామునే వచ్చి దుకాణాల ముందు వరుసలో బస్తాలు ఉంచి వెళ్లారు. దుకాణం తెరిచాక బస్తా బదులుగా వారు నిల్చోని బియ్యాన్ని తిసుకొని వెళ్తున్నారు. బయోమెట్రిక్ పద్ధతిలో బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఒక్కొక్కరికి బియ్యం అందించాలంటే 15 నుండి 20 నిమిషాల సమయం పడుతుందని, ఒక్కోసారి సర్వర్ సమస్య వస్తే ఇంకా సమయం పెరుగుతుందని రేషన్ డీలర్లు తెలిపారు. వృద్దులను, వికలాంగులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బియ్యం కోటా వచ్చిన మొదటి వారం వృద్దులకు బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కస్తూర్భాలో పనిచేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానం

చౌటకూరు, జూన్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేసేందుకు ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగాలకు అర్హులైనవారు ధరఖాస్తులు చేసుకోవాలని విద్యాలయం ప్రత్యేక అధికారి ఎం నాగరాణి తెలిపారు. కస్తూర్బాలో అటెండర్-1, డే, నైట్ వాచ్‌మెన్-2, హెడ్ కుక్-1 పోస్టులు ఖాళీగాఉన్నాయన్నారు. ఈనెల 17వ తేదీవరకు అర్హుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 18 సంవత్సరాల నుంచి 45సంవత్సరాల లోపు వయసు కలిగి 10వ తరగతి విద్యార్హత కలిగిన మహిళలు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. అసిస్టెంట్ కుక్-2, స్వీపర్-1 పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను పుల్‌కల్ మండలంలోని బస్వాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో అందచేయాలన్నారు. పూర్తి వివరాలకు 7416243609లో సంప్రదించాలని ప్రత్యేక అధికారి నాగరాణి సూచించారు.

## ముంబై బీచ్‌లో రామాయంపేట యువకుడి దుర్మరణం

### అలలకు కొట్టుకుపోయిన వైనం...

రామాయంపేట, జూన్ 13, ప్రభాతవార్త : ఒక కుటుంబం సంతోషంగా గడపాలని బయలుదేరిన ప్రయాణం, క్షణాల్లో కన్నీటి సముద్రంగా మారిన విషాదకర ఘటన, స్థానికుల మనసును కలచివేస్తోంది. ముంబై సముద్ర తీరంలో మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన టంకరి రాము (34) అలల దాటికి బలైన సంఘటన రామాయంపేట పట్టణానికి శోక సంద్రంలో ముంచెత్తింది. స్థానికుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా రామాయంపేట ఎస్సీకాలనీకి చెందిన టంకరి రాము(34) కుటుంబ సభ్యులతో కలిసి ముంబై సముద్రంలో బోటు ప్రయాణం చేశారు. బోటు నుంచి దిగిన వెంటనే, ఒక్కసారిగా వేగంగా వచ్చిన సముద్ర అలల ధాటికి రాము సముద్రంలోకి కొట్టుకుపోయారు. ఈ ఘటనలో ఆయన మృతి చెందాడు. ఈ ఘటన కుటుంబ సభ్యులను, స్థానికులను తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెద్దశంకరంపేట, జూన్ 13, ప్రభాతవార్త : మనస్థాపంతో చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పెద్దశంకరంపేట ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తపేట గ్రామానికి చెందిన బేగరి రాజు(32) పంట పొలంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.. కొత్తపేట గ్రామానికి చెందిన బేగరి బాలమణితో 12 సంవత్సరాలక్రితం ఝరాసంగం మండలం కక్కెరవాడ గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరిగిందన్నారు.. మృతుడు రాజు గురువారం భూమి విషయంలో సొంత గ్రామమైన కక్కెరవాడకు వెళ్లి తిరిగి కొత్తపేటకు చేరుకున్నాడనీ తెలిపారు. ఉదయం కాలకృత్యాలకు చేనుదగ్గరికి వెళ్లి రాజు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారని పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు..

## తప్పిపోయిన బాలిక అప్పగింత

సదాశివపేట, జూన్ 13, ప్రభాతవార్త: 5 సంవత్సరాల క్రితం సదాశివపేటలో తప్పిపోయిన బాలికను శుక్రవారం కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ఐదేళ్లక్రితం తప్పిపోయిన బాలిక శుక్రవారం రోడ్డుపై తిరిగుతుండగా పోలీసు సిబ్బంది బాలరాజు, రాజు గుర్తించి బాలికను పోలీసుఠాణాకు తరలించి వివరాలు సేకరించి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల చేంతకు చేరేలా కృషిచేసిన పోలీసు సిబ్బందిని సిఐ మహేష్‌గౌడ్ అభినందించగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్విమ్మింగ్‌పూల్‌లో మునిగి వ్యక్తి మృతి

గుమ్మడిదల, జూన్ 13(ప్రభాతవార్త) : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం మున్సిపల్ వార్డులో నయారా పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న సిమ్మింగ్‌పూల్‌లో ఓ వ్యక్తి ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాగిలాపూర్ మున్సిపల్ వార్డు ప్రాంతానికి చెందిన గులాం హుస్సేన్(35) ఇద్దరి కుమారులతో ఈతకు వచ్చాడు. కుమారులు స్విమ్మింగ్ చేస్తుండగా తాను ఈత కోసం స్విమ్మింగ్‌పూల్‌లోకి వెళ్లాడు. ఈత కొడుతూ ఉండగా ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్లో మునిగిపోవడంతో అతడు మృతి చెందాడు. కాగా పర్యవేక్షకులు లేకుండా స్విమ్మింగ్‌పూల్ నిర్వహిస్తుండటం వల్లే సరదాగా ఈతకు వచ్చినవారు మృతి చెందుతున్నారని స్థానికుల ఆరోపించారు. ఘటన స్థలానికి గుమ్మడిదల ఎస్ఐ భరత్‌భూషణ్ సిబ్బందితో వచ్చి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ సర్కార్ దావఖా నకు తరలించినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## చెరువులో మునిగి బాలుడి మృతి

అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త: మిత్రులతో కలిసి చేపల వేటకు వెళ్లిన బాలుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అప్పాజిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అప్పాజి పల్లి గ్రామానికి చెందిన గణపురం సాయిలు జీవనోపాధి కొరకు హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో నివాసం ఉంటూ పని నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి చేరుకున్నాడు. సాయిలు చిన్న కుమారుడు సతీష్‌రావు(14) మిత్రులతో కలసి సరదాగా చేపలు పట్టడానికి చెరువు వద్దకు చేరుకున్నాడన్నారు. చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదావశాస్తు చెరువులో పడిపోగా ఈత రాని కారణంగా సాయిలు చెరువులో మృతి చెందాడన్నారు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వివరించారు.

# ప్రజలను మభ్యపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

### సిపిఐ పక్ష నేత, రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు




మాట్లాడుతున్న సీపీఐ పక్ష నేత, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

సిద్దిపేట అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త : ఆర్థికంగా జర్మనీని దాటినట్లు చెబుతూ కేంద్ర ప్రభుత్వం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందే తప్ప వాస్తవిక ఆధారాలు లేవని సీపీఐ పక్ష నేత, ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యదర్శి సాంబ శివరావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 140 మంది కోట్ల ప్రజలను ఊహలలో విహరింప చేస్తూ విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనేక మంది చాలి చాలని జీతాలతో అర్ధాకలితో చాలా మంది ఉన్నారని తెలిపారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామన్నారు. మండల జిల్లా మహాసభలను నిర్వహించి రాష్ట్ర మహాసభలతో భవిష్యత్ కార్యాచరణ పోరాట ప్రణాళికను రూపొందించుకుంటామని తెలిపారు. కేంద్ర సర్కారు ఉగ్రవాదులతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంది కానీ మావోయిస్టులతో చర్చలకు ముందుకు రావడం లేదన్నారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తనకు ఎం తెలియదని మాట్లాడడం సరికాదన్నారు. కెసిఆర్ సంపన్న రాష్ట్రాన్ని కాళేశ్వరం కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ సిఎం కెసిఆర్‌కు అంత హంగు ఆర్భాటాలు అవసరమని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్‌సర్కారు చేయొద్దన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దురదృష్టకరమని దీనిపై తగిన విచారణ జరిపించాలన్నారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, అరిఫ్, సత్యనారాయణ, మల్లేశం, చంద్రం, ప్రసన్నకుమార్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## యాదవులకు హరీష్‌రావు ఒరగబెట్టిందేమిలేదు

**చిన్నకోడూరు, జూన్ 13,ప్రభాతవార్త :** మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో యాదవులకు ఒరగబెట్టిందేమిలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, గొర్రెల పేరుతో యాదవులను మోసం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లుదండుకుందన్నారు. చనిపోయిన ఒక్క గొర్రెకూ బీమా ఇప్పించారని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి గొర్రెల డీడీలు వాపస్ ఇచ్చి యాదవులను మోసం చేశారని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిడిలు కట్టించుకొని వాటిని పక్క దారిపట్టించి గొర్రెలు ఇవ్వక మోసం చేసి అడ్డగోలుగా అవినీతికి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించి డిడిలు వాపస్ ఇప్పించి యాదవులను ఆదుకోవడం జరిగిందన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధి దృష్టిసారించాలన్నారు.

## ప్రపంచానికి భారతీయ యోగా ఆదర్శం



మాట్లాడుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రేవతి

**సిద్దిపేట అర్బన్, జూన్ 13,ప్రభాతవార్త :** భారతీయ అపూర్వ వైద్య సంపద యోగ వైపు ప్రపంచమంతా దృష్టి సారిస్తుంటే మనము పాశ్చాత్య సంస్కృతి వైపు చూస్తూ అనారోగ్యాలకు దగ్గరవుతున్నామని సిద్దిపేట జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రేవతి అన్నారు. సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగ సొసైటీ, భారత్ స్వాభిమాన్ ట్రస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత యోగ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. యోగ విద్యను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ప్రపంచానికి భారతీయ యోగా ఆదర్శంగా మారుతుందన్నారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్టు జిల్లా అధ్యక్షులు తోట అశోక్, అంజయ్య తదితరులు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శిభా, వైస్ ప్రిన్సిపాల్ విజయకుమారి,ఆధ్యాపకులు సుప్రియ, ఎన్ఎస్ఎస్ నప్రోగ్రాం ఆఫీసర్ అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ట్రస్టు అధ్యక్షుడిగా కొక్కొండ శ్రీనివాసచారి



నూతన అధ్యక్షునికి నియామకపత్రం అందజేస్తున్న వెంకటచారి

**గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్‌లో 60 సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంకు నూతన ట్రస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్టు అధ్యక్షునిగా కొక్కొండ శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిగా అరుణోజి లక్ష్మీనర్సింహాచారి, ఉపాధ్యక్షులుగా గడియారం స్వామిచారి, కోశాధికారిగా గడియారం నాగరాజుచారి, కార్య నిర్వాహక కార్యదర్శిగా అరుణోజి శ్రీనివాసచారితో పాటు మరో 25 మంది సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న ట్రస్టు సభ్యులకు విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు కొక్కొండ శ్రీనివాసచారి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ట్రస్టు అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశంచారి, బాలాచారి, రవీంద్రచారి, శంకర్‌చారి, ఇటిక్యాల లక్ష్మణ్‌చారి, మహేష్‌చారి, భానుచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్య అనే జ్ఞానంతోనే సమసమాజం నిర్మాణం



కెజిబివిలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త):** విద్య అనే జ్ఞానంతోనే సమాజంలోని అసమానతలు తొలగించి సమసమాజాన్ని నిర్మించవచ్చని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం కెజిబివి జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌ల కోసం డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కొరివి వినయకళ, డాక్టర్ ఆర్.సుహాసినితో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించాలంటే విద్య అనే జ్ఞానం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ అనురాధ, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జర్నలిస్టు మన్నె గణేష్, కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం : ఆర్ఎం

**గజ్వేల్ టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోను శుక్రవారం మెదక్ రీజనల్ మేనేజర్ డి.విజయభాస్కర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ పావన్‌తో కలిసి డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాలక్ష్మి టికెట్ పెట్టిన తర్వాత ప్రతి బస్సులో ప్రయాణీకులు ఎక్కువ కనిపిస్తురని తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం వద్దన్నారు. ఆర్టీసీడిపో ఉద్యోగులు ఏదైనా సమస్య ఉంటే తనకు స్వయంగా చెప్పవచ్చని రీజనల్ మేనేజర్ విజయభాస్కర్ సూచించారు. కార్యక్రమంలో జిపిపి డిపో ఎంఎఫ్ జమీల్, సూపర్వైజర్లు, ఏడిసిలు, కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



జిపిపి డిపో ఆవరణలో మొక్క నాటుతున్న మెదక్ రీజనల్ మేనేజర్ విజయభాస్కర్

# అన్ని వర్గాలను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ఏ ఒక్క పథకం కూడా అమలు కావడం లేదని...ఇంకో మూడేళ్ళలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సర్కారు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో అర్థమైందని వారే సర్కారుకు గుణపాఠం చెబుతారని తెలిపారు. గులాబీ జెండా కోసం మి పటిమ..పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటానని తెలిపారు. సిద్దిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుందన్నారు.యువత వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులకు అండగా నిలువాలన్నారు. ప్రతి మనిషి జీవితానికి దశ దిశను నిర్దారించే



మాట్లాడుతున్న హరీష్‌రావు

వయస్సు 25-50 యేండ్ల మధ్య కాలమేనని తెలిపారు. అన్‌లైన్ గేమ్స్‌తో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. యువత బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవం సందర్భంగా పాదయాత్ర చేసిన యువ విద్యార్థులను ఆయన సత్కారించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్,పార్టీ నాయకులు కొండం సంపత్‌రెడ్డి,మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, లక్కరసు ప్రభాకరవర్మ, రాధాకృష్ణశర్మ, కోల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఇంచార్జి, కార్మిక శాఖ మంత్రి వివేక్‌ను సన్మానిస్తున్న హరికృష్ణ

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన నేతలు

**సిద్దిపేట రూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తానని రాష్ట్ర కార్మిక, భూగర్భగనుల శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి తెలిపినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. శుక్రవారం హైదారాబాద్‌లోని మంత్రి స్వగృహంలో జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి...**



జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామితో తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త):** నూతనంగా నియమితులైన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి కండువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. కార్యకర్తల సంక్షేమం సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డికి సూచించినట్లు పేర్కొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన సత్కారం



జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూన్ 13,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక, భూగర్భగనుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదారాబాద్ సోమాజిగూడలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు సొప్పదండి చంద్రశేఖర్, సాకి అనంద్, కౌన్సిలర్ రియాజ్, గుండు రవితేజ, బయ్యారం యాదగిరి, బత్తుల ప్రశాంత్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు.

## రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణలో జాప్యం

**బెజ్జంకి, జూన్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరించడంలో సిబ్బంది కొరత వలన తీవ్ర జాప్యం జరుగుతుందని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో సిబ్బంది కొరత వలన దరఖాస్తు దారులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను విచారణ చేసి పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు.

## ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకమైనది : ఎంఈఓ

**కొండపాక, జూన్ 13, ప్రభాతవార్త :** ప్రాథమిక దశ అనేది ప్రతి విద్యార్థికి కీలకమైనదని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక దశలో నేర్చుకున్న అంశాలు బావి జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దుద్దెడ కాంప్లేక్స్ హెచ్ఎం లక్ష్మి, మాజీ సర్పంచ్ మహదేవ్, హెచ్ఎం బాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, జూన్ 13,ప్రభాతవార్త:**
చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మండల పరిధి కామారం తండాకు చెందిన యాదగిరి గుండెపోటుతో రెండు రోజుల క్రితం మరణించాడు. ఈ విషయం తెలుకున్న తోటి మిత్రులు యాదగిరి కుటుంబానికి రూ.5500ల రుపాయలు ఆర్థిక సహాయం అందించారు. పిల్లల చదువుకు భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసానిచ్చారు. దామోదర్, వెంకట్, నర్సింలు, స్వామిలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులను సన్మానించిన ట్రెండ్స్

**సదాశివపేట, జూన్ 13, ప్రభాతవార్త:**
ఇంటర్‌మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ట్రెండ్స్ యాజమాన్యం శుక్రవారం పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిని సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సంలాగే ఈ మారు సైతం ట్రెండ్స్ యామజాన్యం ఉత్తమ విద్యార్థులను సన్మానించి విద్యపట్ల యువత ఆసక్తి చూపేలా చేస్తోందని, ట్రెండ్స్ యాజమాన్యానికి కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, రాజు, అధ్యాపకులు రవి, వీరన్న చారి, విద్యార్థులు పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మల్లేశంగౌడ్

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

**కొల్చారం, జూన్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ భూమి పూజ నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బిసిలకు 5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల రూపాయలను ఇళ్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అందచేస్తోందన్నారు. ధరఖాస్తుచేసుకున్న అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కిష్టాపూర్ ఇందిరమ్మ కమిటి సభ్యులు కోళ్ల సత్యం, కమ్మరి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కమ్మరి భాస్కర్, నవీన్, గృహ నిర్మాణ శాఖ ఎఈ సుష్మ, పంచాయతీ కార్యదర్శి మమత, నాయకులు డి సుభాష్‌రావు దేశ్‌పాండే, ఏఈ కౌశిక్, పంచాయితీ కార్యదర్శి అనిత, నాయకులు విఠల్‌రెడ్డి, యాదగిరి, నాగయ్య, సాయిలు, బేతయ్య, కిష్టయ్య, కుమార్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జయపాల్ పాల్గొన్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త:** ధరఖాస్తులు చేసుకున్న ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతానగర్, సీతానగర్ గిరిజన తండా, బహిరన్‌దిబ్బ, ముప్పారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల దౌర్భాగ్య పాలన, చేతకాని మాజీ ఎమ్మెల్యే తన గ్రామంలోనే ఒక్క ఇంటిని కూడా మంజూరు చేయించలేదని గుర్తు చేశారు.

**గొంగ్లూర్ తండాలో...**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న డిసిసిబి మాజీ డైరెక్టర్

**చౌటకూరు, జూన్ 13, ప్రభాతవార్త:** దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తోందని డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గొంగ్లూర్ గిరిజన తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రామచంద్రారెడ్డి భూమి పూజ నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని చక్రియాలలో జోగిపేట వ్యవసాయ డివిజన్ ఆత్మ కమిటి చైర్మన్ తిమ్మారెడ్డి మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరత్‌తో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాజకీయాలకు అతీతంగా ధరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ శ్రీకాంత్, పుల్‌కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్నగారి దుర్గారెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీదేవి, చక్రియాల కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర, నాయకులు గోవర్ధన్, సత్యనారాయణ, నీరుడి లక్ష్మీనారాయణ, సురేందర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం
### -కాంగ్రెస్ పార్టీ నేత మరెల్లి అనిల్

**కొల్చారం, జూన్ 13, ప్రభాతవార్త:** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తూ వస్తున్నారని ఆ పార్టీ జిల్లా నాయకులు మరెల్లి అనిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పైతర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన 10 సంవత్సరాల పాలనలో ఇండ్లు కేటాయించలేదని విమర్శించారు. మంత్రి వర్గ విస్తరణలో దళితులకు చోటు కల్పించేలదని గుర్తు చేశారు. ధరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి రాజకీయ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి,ఇందిరమ్మ కమిటి సభ్యులు, మాజీ ఎంపిటిసి సభ్యులు శేఖర్‌రెడ్డి, యాదవరెడ్డి, కుమ్మరి భూమేష్, లక్ష్మీనారాయణ, శివ, కొండయ్య, సత్తయ్య, ప్రభాకర్, లబ్దిదారులు పాల్గొన్నారు.



పైతరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందచేస్తున్న మరెల్లి అనిల్



ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న మర్కంటి కనకయ్య

## వంటేరును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**గజ్వేల్, జూన్ 13 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని శుక్రవారం హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్కంటి కనకయ్య, మన్నె వెంకటేష్ కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో వంటేరు ప్రతాప్‌రెడ్డి కీలక పాత్ర అని, వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రజల మనిషి అన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీరాం మల్లేశం, 16వ వార్డు అధ్యక్షుడు డాకని బిక్షపతి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు మెతుకు సాయిబాబా, కాటు కళ్యాణ్, గుండ్ర రామచంద్రం, రమేష్‌యాదవ్, మెతుకు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జూన్ 13, ప్రభాతవార్త :** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బేగంపేటలో మంజూరైన 25 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డినదశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇల్లు మంజూరు వచ్చిన లబ్ధిదారులు 600 చదరపు అడుగులకు మించకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, పులి సంతోష్‌గౌడ్, కొరివి లక్ష్మణ్, గుండా అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్

**మర్కుక్, జూన్ 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధనతో పాటు అన్ని వసతులు ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో విద్యనేర్చుకోవాలి : ఎంఇవో

**కొండపాక, జూన్ 13, ప్రభాతవార్త :** సామూహి అక్షరాభ్యా కార్యక్రమం భాగంగా శుక్రవారం కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాలకు విద్యార్థులను అహ్వానించేందుకు ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలో పచ్చని మామిడి తోరణాలతో, బంతి పూలు, కొబ్బరి అకులు, బెలూన్‌లతో అలంకిరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ రాంప్రసాద్, ఎంఈఓ బచ్చలి సత్తయ్య, గజ్వేల్ మండల ఎంఈఓ కృష్ణ, హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అహాదకరంగా అటపాటలతో విద్యను నేర్చుకోవాలన్నారు. విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు సామూమిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిద్దిపేట జిల్లా క్యాలిటీ కో అర్డినేటర్ భాస్కర్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు స్వరూప, రాణి, శంకరయ్య, నాగరాణి, ప్రియ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చిన్నకిష్టాపూర్ పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బండి అశోక్, టీచర్లు సుధరాణి, వెకంటేశం, రేఖ, పంబాల ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దు



ఉపాది కూలీలకు చటాలపై అవగహన కల్పిస్తున్న షీ టీమ్

**కొండపాక, జూన్ 13, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని కుకునూరుపల్లి ఎఎస్ఐ సువర్ణ, గజ్వేల్ షీ టీమ్ సభ్యులు మహేందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ శ్యామల, రామచంద్రారెడ్డి, మహేష్, రవి, మహిపాల్ సూచించారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని పిటి వెంకటపూర్ గ్రామం ఉపాధి హామీ కూలీలకు సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతల గురించి అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు కలిగిన మౌనంవీడి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలను నమ్మవద్దని సూచించారు. మహిళలకుతోడుగా ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విదుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హుమెన్ ట్రాఫికింగ్ గురించి వివరించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎమైన సమస్యలుంటే 100కు లేదా 8712667434 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్‌లు అందజేత

**గజ్వేల్ టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త):** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, పలు వార్డులలో చెత్తను సేకరించి డంప్ యార్డులకు తరలిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా పిపిఈ కిట్‌లను ధరించి విధులు నిర్వహించాలన్నారు. కాగా పట్టణంలోని రాజీవ్‌పార్కులో చెత్తచెదారాన్ని శుభ్రం చేయించడంతో పాటు పట్టణంలోని దుకాణదారులకు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్‌చారి, సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**కంగ్టి, జూన్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు తడ్కల్, ఎర్ర రేగడి తండాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు పండరినాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లరెడ్డి, నాయకులు పెద్దమల్లారెడ్డి, అమిద్, డాక్టర్ మనోహర్, పల్లవి పరశురాం, బలరాం నాయక్, బావ్‌సింగ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

**మెటల్‌కుంట గ్రామంలో...**

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** శుక్రవారం మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిరహించి పనులకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రతి హామిని అమలు చేస్తూ వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, కాంగ్రెస్ నాయకులు పర్‌మన్‌గారి శ్రీకాంత్, రంజిత్, నరేందర్, పాండురంగారెడ్డి, మహిపాల్, డేవిడ్, ఇందిరమ్మ లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**నవాబుపేటలో...**

**హత్నూర, జూన్ 13, ప్రభాతవార్త:** హత్నూర మండలం నవాబుపేట గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పంచాయతీ అధికారి సాయికిరణ్ తెలిపారు. గ్రామానికి 14 ఇళ్లు మంజూరు కాగా మూడు ఇళ్లకు ముగ్గులు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో అంతర్జాతీయ యోగ దినోత్సవం



పిహెచ్‌సిలో వైద్య సిబ్బందికి యోగ శిక్షణ శిబిరం

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్‌సి) శుక్రవారం వైద్య సిబ్బందికి, గర్భిణీలకు యోగా శిక్షణ శిబిరాన్ని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గణపతిరావు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణపతిరావు మాట్లాడుతూ యోగ చేయడంతో ఆరోగ్య సమస్యలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు హైమవతి, సిహెచ్‌ఓ సుదర్శన్, సూపర్‌వైజర్ మార్త, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

**డి.ధర్మారంలో...**



యోగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

**రామాయంపేట, జూన్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం జరుగుతున్న యోగ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రామాయంపేట మండలం ధర్మారంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు, సిబ్బందికి యోగపై శిక్షణ ఇవ్వడం జరిగింది. నిద్రలేమి, ఆగ్రహవేశాల నియంత్రణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్లు రాణి మనోహర, ఉజ్వల రాణి, శిక్షకులు మద్దెల భరత్, పంచాయితీ కార్యదర్శి మహేందర్, రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని వివరిద్దాం.. ఎన్నికల్లో జండా ఎగరేద్దాం



బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశం దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి 11 సంవత్సరాల కాలంలో దేశంలో చేపట్టిన అభివృద్ధి కార్యాక్రమాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జండాను ఎగరేద్దామని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని ముక్తాబాయి ఆశ్రమంలోని రామలింగేశ్వర ఆలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగ్వార్ మల్లేశ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నౌబాద్ జగన్, మల్లేశ్ గంగ్వార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలనలో గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోది చేసిన అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలపై ప్రతి గడపలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓంకార్‌యాదవ్, రాహుల్ పాలింకర్, భీమ్‌యాదవ్, మధు సూదన్‌రెడ్డి, వీరారెడ్డి, బడ్‌శేషి శ్రీధర్ మహారాజ్, వేణుగోపాల్‌రెడ్డి, రాము, అరుణ్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు విష్ణు సునార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఎంఈఓ శ్రీనివాస్

**సిర్గాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** సిఐగా పదోన్నతి పొందిన సిర్గాపూర్ పోలీసు ఠాణా ఎస్ఐ వెంకట్‌రెడ్డిని శుక్రవారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సిర్గాపూర్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. వెంకట్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పదోన్నతి పొందినందుకు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.



సిఐగా పదోన్నతి పొందిన ఎస్ఐ వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంఈఓ

# విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, జూన్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్లు ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు.. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం..



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు.. నాయకులు సురేందర్ రెడ్డి. నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.. ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్. విట్టల్ మారుతి. రామకృష్ణ గౌడ్. స్రవంతి. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి వివేక్‌వెంకట్‌స్వామికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఆంజనేయులుగౌడ్

## మంత్రి వివేక్ వెంకట్ స్వామిని కలిసిన ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్ జూన్ 13, ప్రభాతవార్త:** కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకట్ స్వామి నియమితులైనందున మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందంజలో ఉంటుందన్న అభిప్రాయాన్ని ఆంజనేయులుగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జనపల్లిలో తీరిన మంచినీటి సమస్య



మల్లికార్జునపల్లిలో బోరు నుంచి మంచి నీటిని వదులుతున్న గ్రామస్థులు

**మునిపల్లి, జూన్ 13(ప్రభాతవార్త):** మండలంలోని మల్లికార్జునపల్లిలోని నూతన కాలనిలో ఏర్పడ్డ మంచి నీటి సమస్య తీరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో తాము ఎదుర్కోంటున్న మంచి నీటి సమస్యను మంత్రి దామోదర్ దృష్టకి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి మంచి నీటి సమస్య తీరుస్తానని హామి ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాలనీలో బోరు వేయించి తమ దాహార్తి తీర్చారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం నాడు బోరు మోటరు బిగించి కాలని వాసులకు మంచి నీటిని వదిలి ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి తులసి, మాజీ ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మహేష్‌కురుమ, నాయకులు కృష్ణ, విష్ణు, గురివి, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సుతో రైతుల వద్దకు ప్రభుత్వం: తహసీల్దార్

**గుమ్మడిదల, జూన్ 13(ప్రభాతవార్త) :** భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తహసిల్దార్ పరమేశం అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోన బొంతపల్లి వార్డు కార్యాలయంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉన్న ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూ భారతి చట్టం రైతులకు ఒక వరం లాంటిదని భూ సమస్యలు ఉన్న రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కార మార్గానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వీరేశం, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ పవన్, స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి సంజీవరెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, పొన్నబోయిన వేణు ,ఉప్పునూతల అశోక్ గౌడ్ ,సురభి వినోద్ గౌడ్, ఇప్ప వినోద్, నాగేష్ గౌడ్, కావలి శంకర్ ,శ్రీ చూర్ణం చక్రపాణి నల్ల మహేష్ గౌడ్, బిక్షపతిరెడ్డి, సప్పటి మహేష్, మోహన్, మొగుళ్ల పెంటయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి : ఏవో

**నర్సాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. గత సంవత్సర కాలం నుండి జూన్ 5 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలను ధరఖాస్తు ఫారానికి జతచేసి ఈ నెల 20వ తేదీ వరకు వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇంతకుముందు రైతు భరోసా వచ్చిన రైతులు బ్యాంకు వివరాలు సమర్పించవలసిన అవసరం లేదన్నారు. ఈ మేరకు కొత్తగా వచ్చిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక తెలిపారు



ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న అధికారులు నాయకులు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

**గుమ్మడిదల జూన్ 13 (ప్రభాతవార్త) :** మండల పరిధిలో కొత్తపల్లి గ్రామంలో ఎంపీడీవో ఉమాదేవి, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రతి పేదవారికి సొంతింటి కల సహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మండలంలో ప్రతి ఒక్కరికి పలు దఫాలుగా ఇందిరమ్మ ఇల్లు విడుదల చేసి ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవారికి సొంత గృహాన్ని నిర్మాణం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, ఆగం రాజు, మామిళ్ళ చంద్రయ్య, పెండం ప్రభు, హనుమంత్ రెడ్డి, నీరుడి మల్లేష్, నీరుడి నర్సింలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నర్సాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** రైతులకు వివిధ పంటలపై వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలో తుజాల్‌పూర్, హన్మంతాపూర్, గూడెం గడ్డ గ్రామాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం, రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల కలిగే నష్టాలను, సేంద్రియ ఎరువులు వాడటం వల్ల కలిగే లాభాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. అంతేగాక వరి పత్తి పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకులను వివరించారు. పంటల సస్యరక్షణ చర్యలు, పురుగుల మందుల వాడకం, పంటల మార్పిడి వంటి అంశాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ మేరకు రైతులకు ఉన్న సందేహాలను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శాంతి, డాక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ రంజిత, డాక్టర్ సుశీల, డాక్టర్ రాధిక, డాక్టర్ అమీర్ పాష డాక్టర్ ఆపిపా జహాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్ర వేణి, దుర్గాప్రసాద్, రవి వర్మ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, పై గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందిలో అంగన్‌వాడి బడిబాట

**కంది, జూన్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని 1, 2 అంగన్‌వాడి కేంద్రాల్లో శుక్రవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఆవరణలో మొక్కలు నాటి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు ఆట పాటలతో విద్య బోధన చేయడంతో చిన్నారులు హుషారుగా అంగన్‌వాడి కేంద్రాలకు చేరుకుంటారని అజి ఫౌండేషన్ బాధ్యులు ప్రదీప్ గుర్తు చేశారు. ఇంట్లోని ప్రతి ఒక్కరు (ఆడ, మగ) విద్యను అందుకోవాల్సిన అవసరం ఉందని, విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో కంది పిహెచ్‌సి డాక్టర్ సాయి శంకర్, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, యాదగిరి, పంచాయితీ కార్యదర్శి కవిత, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు ఆర్ శోభారాణి, పి రేణుక, రాధ, డి వీరమణి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చిన్నారులతో ఎంఈఓ అక్షరాభ్యాసం

**నాగల్‌గిద్ద, జూన్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిదామర్‌గిద్ద యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి మన్మథ కిషోర్ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది లక్ష్మణ్, వెంకటలక్ష్మి, రాజ్ కు మార్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నేడు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తారీఖున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం జహీరాబాద్ పట్టణంలోని గౌరీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో అందచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, లబ్దిదారులు సకాలంలో కార్యక్రమానికి చేరుకుని చెక్కులు అందుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

# అచ్చంపేట పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసం

**నర్సాపూర్ జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా సిడిపిఓ హేమా భార్గవి, ఎంఈఓ తారాసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం నుండి ప్రాథమిక పాఠశాలకు చేరే ఒకటవ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. అనంతరం సిడిపిఓ హేమాభార్గవి మాట్లాడుతూ ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులతోపాటు ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఎంఈఓ తారాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని ఈ మేరకు పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. అచ్చంపేట పాఠశాల అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని ఇక్కడి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీనరసమ్మ, సిఆర్పి గోపాల్, అంగన్‌వాడీటీచర్ జ్యోతి, ఉపాధ్యాయులు రవీందర్, గజపతి, సుధాకర్, జయమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సామూహిక అక్షరభ్యాసంలో పాల్గొన్న ఎంఈఓ తారాసింగ్..సిడిపిఓ హేమా భార్గవి



చిన్నారులచే అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూన్ 13, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసంచేయించి ఆశీర్వచనాలుచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, మాజీ ప్రధానోపాధ్యా యులు ప్రతాప్‌రెడ్డి, వాసుదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మల్లన్న గుడి ఆవరణలో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

**సిర్గాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోది నేతృత్వంలో 11 సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లోని ప్రతి గడపలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాల్సిన అవసరం పార్టీ బాధ్యులపై ఉందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యులు అరుణ్‌రాజన శేరికార్ అన్నారు. శుక్రవారం సిర్గాపూర్‌లో మల్లన్న గుడి ప్రాంగణంలో బిజెపి 11 సంవత్సరాల పాలనపై జరిగిన అభివృద్ధిపై పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో కానరాని లోకాలకు చేరి పోయిన ప్రజల ఆత్మశాంతించాలని నాయకులు మౌనం పాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందచేలా తమ వంతు కృషి చేయాలని పార్టీ బాధ్యులకు అరుణ్‌రాజ్ శేరికార్ సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్, నాయకులు విపి రామకృష్ణ, జిఎస్ శ్రీనివాసరావు పాటిల్, విఠల్‌సాగర్, ఓబిసి మండల అధ్యక్షులు సూర్యకాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు జి రాజు, బిజెవైఎం అధ్యక్షులు యాదగిరి, కల్మేర్ అధ్యక్షులు అనిల్‌రెడ్డి, అరవింద్, చంద్రశేఖర్, గుండు అనిల్, మల్లేష్, రవితేజ, విఠల్ పాల్గొన్నారు.

## బస్సును నడిపిస్తాం : డిఎం ఉపేందర్

**మునిపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** మల్కాపూర్ గ్రామం నుండి మల్లెపల్లి, చర్లగోప్లారం, తేర్పోల్ మీదుగా హరిదాస్‌పూర్ వరకు సంగారెడ్డి డిపో నుంచి ఆర్టీసి బస్సును ఉదయం సాయంత్రం నడపాలని ఆయా గ్రామాల ప్రజలు స్థానిక శసనసభ్యుడు చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకురావడంతో దానికి ఆయన స్పందించి డిపో మేనేజర్‌తో మట్లాడారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి అండ్ విజిలెన్స్ కమిటి సభ్యుడు ప్రేమానందం, మాజీ సర్పంచ్ రత్నయ్య, డిపో మేనేజర్, ఉపేందర్, సూపరింటెండెంట్ సువర్ణలకు వినతి పత్రం అందజేశారు. ఆయా గ్రామాలకు పాత పద్దతినే బస్సును నడిపిస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** మండలంలో తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభును బిజెపి నాయకులు శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బిజెపి మండల అధ్యక్షులు మల్లేశ్ గంగార్ ఆధ్వర్యంలో నాయకులు న్యాల్‌కల్‌లోని రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఓంకార్‌యాదవ్, రాహుల్‌పాలింకర్, మధుసూదన్‌రెడ్డి, వీరారెడ్డి, బడ్‌శేషి శ్రీధర్ మహారాజ్, కుల్‌కర్ణి సతీష్‌కుమార్, ప్రభాకర్, అరుణ్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు విష్ణుసునార్ ఉన్నారు.

## రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోండి

**కంగ్టి, జూన్ 13, ప్రభాతవార్త:** జూన్ 5వ తేదీవరకు కొత్తగా పట్టాపాసు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసాకు ధరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వి.హరీష్ పవార్ తెలిపారు. ఈ నెల 20వ తేదీవరకు రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టా పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా వివరాలు జిరాక్సు పత్రాలతో ధరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత క్లస్టర్ ఏఈఓలకు అందచేయాలి ఏఓ హరీష్ పవార్ మండల రైతులకు సూచించారు.

## విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించిన ఎంఈఓ

**సిర్గాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులచే పలకలపై అక్షరాలు దిద్దించారు. విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో ఆయా పాఠశాలలను మామిడితోరణాలు, రంగు రంగు పూలు, రుంగు రంగుకాగితాలతో అందంగా ముస్తాబు చేశారు. మండలపరిధిలోని సుల్తానాబాద్‌లో ఎంపియుపిఎస్ పాఠశాలలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్ చిన్నారులతో అక్షరాలను దిద్దించారు.

## విజయవంతంగా భూభారతి రెవెన్యూ సదస్సు

**రామాయంపేట, జూన్ 13, ప్రభాతవార్త :** భూభారతి రెవెన్యూ సదస్సులు డివిజన్ పరిధిలో విజయవంతంగా కొనసాగుతున్నాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును ఆమె శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతిపై రైతులకు అవగాహన కల్పించారు. అసైన్డ్ భూములు కొనుగోలు చేస్తే పట్టా భూములుగా మారవు అని, ఎవరు అసైన్డ్ భూములు కొనడం అమ్మడం చేయవద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకు సాదా బైనామాలు కొనుగోలు చేసిన భూమికి పట్టాపుస్తకాలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 7872 దరఖాస్తులు అందించారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజనీ కుమారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి

**మనూర్, జూన్ 13, ప్రభాతవార్త:** భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విష్ణుసాగర్ అన్నారు. శుక్రవారం మనూర్‌తో పాటు ఉసిరికేపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతులు అందచేసిన ధరఖాస్తులను తహసీల్దార్ అందుకుని పలు సూచనలు చేశారు. భూ భారతితో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్, ఆర్ఐ శంకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాజామైనోద్దీన్, రఘు రాం, తిరమల నరసింహారెడ్డి, గోపాల్, సతీష్, జైపాల్, విఠల్‌రెడ్డి, ఏఈఓ సంగమేశ్వర్, మాజీ ఎంపిటిసి సభ్యులు రవీందర్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

## ఎంఈఓను సస్పెండ్ చేయాలి : డివైఎఫ్ఐ

**సదాశివపేట, జూన్ 13, ప్రభాతవార్త:**

సమయపాలన పాటించని మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల మండల విద్యాధికారి కుర్సీకి అనిల్ వినతి పత్రం అందచేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ్యలను తెలిపేందుకు, విద్యా ప్రమాణాల మెరుగకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు కార్యాలయానికి చేరుకుంటే ఎంఈఓ ఎప్పుడు అందుబాటులో ఉండని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేటు పాఠశాలలను అరికట్టి విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించాలని అనిల్ పేర్కొన్నారు.